సాక్ష్యం

బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు

సముద్ర పొడ్డున గుట్టల మధ్య లైట్‌హౌస్‌లాగ ఆగ్రామంలో [illegible] కొండలమధ్య గవరయ్యనాయుడి మేడ చాలదూరం నుంచే కనిపిస్తుంది. నాయుడంత మేడ ఎలా కట్టేడని అడక్కూడదు. అడిగితే ఇటుకలూ, సున్నం, సిమెంటూ వేసి కట్టేడంటారు. ఆ ఇటుకలూ, సున్నం ఎలా వచ్చాయంటే డబ్బిస్తే వచ్చాయంటారు. ఊళ్లో తక్కిన వాళ్ళందరికీ రాని డబ్బు నాయుడికెలా వచ్చిందని అడిగితేనే వస్తుంది పేచీ. నాయుడి పాతికెకరాల పొలం ఏభై ఎకరా లెలా అయింది, ఏభై ఎకరాలు నూరెకరా లెలా అయాయి, మిద్దె కొంప మేడగా ఎలా మారింది, పంచాయితీ బోర్డు ప్రెసి

డెంటు నుండి ఎమ్మెల్లే ఎలాగయాడు అనడిగితే పేచీ లేకుండా ఒక్క ముక్కలో సమాధానం చెప్పొచ్చును. నాయుడి అదృష్టం బాగుందని. గ్రామంలోని మూడు-నాలుగు వేల జనంలోనూ నాయుడొక్కడే అదృష్టవంతుడు. నాయుడి అదృష్టం పచ్చని చెట్టులాగ చిలవలు పలవలతో మేడంత ఎత్తు పెరిగింది. ఊళ్లో చాలవరకు రైతులు నాయుడికి పంట అమ్మిన వాళ్ళు. నాయుడి దగ్గర అప్పులు తీసుకున్న వాళ్లూను. భూమి లేనివాళ్ళంతా నాయుడి పొలంలో పాలేర్లుగా పని చేసిన

అభ్యర్థించలేదు. నాయుడి ఏజంట్లు యింటి యింటికీ వెళ్ళి ఓటు నాయుడికి కాక అపోజిషను వాడికిచ్చినట్లయితే మర్యాద దక్కదని బోధ పరిచి వచ్చారు. నాయుడు మాత్రం రెండు బహిరంగ సభలు పెట్టి మాట్లాడేడు. తను కారణజన్ముడననీ, ప్రజాసేవ కోసమే పుట్టేననీ చెప్పేడు. ఊళ్లోకి ఎలెక్ట్రిక్ లైట్లు తీసుకొస్తాననీ, రోడ్డు వేయిస్తాననీ చెప్పేడు. ఇలా రెండు బహిరంగ సభలతో ఎమ్మెల్లే అయాడు. అయి, రోడ్డు వేయించాడు. ఎలెక్ట్రిక్ తీసుకొచ్చాడు. రోడ్డువల్ల ఎమ్మెల్లేగారి

అంచల వారీగా అదృష్టం ఆవహిస్తున్న అదృష్టవంతుణ్ని అదెలా వచ్చిందని అడగటం అవివేకం!

బడి పంతులుక్కూడా పరువనేది వుందా ?!

వాళ్ళే. వీళ్ళందరి దురదృష్టం ఊపనకొద్దీ వుబ్బిపోయే రబ్బరు బెలూన్‌లాగ ఏళ్ళు గడిచినకొద్దీ పెద్దదయింది.

కాని ఊళ్ళో వాళ్లెవరికీ యిది విచిత్రంగా కనిపించ లేదు. అంతమందిలోనూ ఒకడే అదృష్టవంతుడయితే ఆశ్చర్యమేముంది అందరూ అదృష్టవంతులైతేనే ఆశ్చర్యం గాని. నాయుడెమ్మెల్లే అయితే ఆశ్చర్యమేముందీ, యింకే ముష్టి వెధవో అయితే ఆశ్చర్యం గానీ. నాయుడు ఎలక్షన్లలో అభ్యర్థిగా నిలబడినప్పుడు ఎవడినీ ఓటు కోసం

కారు ఎకాయెకిని మేడ వరకూ వచ్చేస్తుంది. ఎలెక్ట్రిక్ దీపాలు నాయుడి మేడ నిండా వెలిగాయి. వీధి గుమ్మంలో పెట్టిన గొట్టం దీపాల వెలుతురు ముందు కిరసనాయిలు దీపాలేపాటి నిలబడగలవు?.... నాయుడి పలుకుబడిలాగే దానికి మరి తిరుగు లేదు.

చెప్పొచ్చేదేమంటే ఆ వూళ్లో ఓట్లన్నీ నాయుడికే పడ్డాయి కానీ. ఒకే ఒక ఓటు అపోజిషన్‌కి పడింది. తులసి వనంలో గంజాయి మొక్కలా ఎవడా ఏకైక అపోజిషన్ సపోర్టరని నాయుడు ఆరా

తీయించేడు. ఎవడో కాదు ఊళ్లోవి ఎలిమెంటరీ స్కూలు హెడ్మాస్టరు రామా రావు. నాయుడికి కోపంతో ఒళ్ళుమండి పోయింది.

"ఏట్రా ఎంకయ్యా. అజా కానీ ఇలువ చేసే బడి పంతులు మనకపోస్ జీషనా? ఈ నాయుడంటే ఏటనుకున్నా దేటి? ఇరణ్య కసిపుడ్డా నాయనా, రావణా సురుడు. పగ పట్టినాడంటే నాగుపామే. ఆడో మనమో ఎవడో ఒకడే మిగలాలి తెలుసా? అంతేనంటావా? ఏట్రా నంజి కొడకా, మాట్లాడవేం?" అంటూ తన సపోర్టరు వెంకయ్య ముందు శివాలెత్తేడు నాయుడు.

"అంతే బాబూ, అంతే! బడి పంతు లేటి, తమతో ఇరోదమేటి! కలికాలం కాకపోతే మరేటి బాబూ!" అని ఒక చిన్న వేదాంత వ్యాఖ్యానం చేశాడు వెంకయ్య.

"నా తడాఖా ఆడికి తెలీదు కాబోల్రా. ఊళ్లో మంచినీళ్ళు పుట్టకుండా చేస్తా న్రోయ్. ఉద్యోగం పీకించేస్తాను. అడు క్కున్నా ఊళ్లో పిడికెడు మెతుకులేనా ఎవడూ వెయ్యకుండా చేస్తాన్రా. ఏటను కున్నాడో ఏటో. పోయి చెప్పరా నంజి కొడకా, చెప్పు," అంటూ నాయుడు చిందులు తొక్కేడు.

వెంకయ్య యీ విషయమంతా పూస గుచ్చినట్లు రామారావుతో చెప్పేడు. "బాబూ, తమరేమో సదువుకున్నారు. నాయుడికేమో చిత్తుగా డబ్బుంది, పలుకు బడుంది. అటు పోయి ఆఫీసర్లందరినీ కట్టుకు రాగల్డు. డబ్బుంటే దెయ్యం కూడా జడుస్తాది, కొండ మీది కోతి దిగొ స్తాది. ఏటి సేస్తాం, యీ కాలమలాంటిది బాబూ! కలికాలం...." అంటూ తన ప్రసంగం ముగించాడు వెంకయ్య.

రామారావుకి నవ్వొచ్చి పకపక నవ్వే శాడు. నాయుడు రామారావుని సర్వ నాశనం చేస్తానన్నాడంటే ఈయన నవ్వేతా దేమిటా అని ఆశ్చర్యపోయాడు వెంకయ్య

❋ "బలిసి ఉన్నావు. పని పాటలు చేసుకోక యీ అడుక్కోవటమేమిటి?" అన్నది యిల్లాలు బిచ్చానికి వొచ్చిన వాడితో.

బిచ్చగాడు ఆమెను తేరిపార జూచి "ఎంతో అందంగా ఉన్నారు, సినిమా నటి కాదగినవారు. మరి యీ విధంగా వంటింటి కుందేలల్లే ఉండటం దేనికి?" అన్నాడు.

"ఉండు... ఏమైనా ఉన్నదేమో చూస్తాను!" అని ఆ యిల్లాలు యింట్లోకి వెళ్ళింది.

ఇది కూడా కలికాల మహిమే అయి వుంటుందనుకున్నాడు.

"వెంకయ్యా. డబ్బుకు దెయ్యం జడుస్తుందేమో కానీ నేను మాత్రం భయపడనయ్యా: నా సంగతి మీకు తెలీదు. నేనో మొండి ఘటాన్ని. నాయుడు నాకేమైనా అపకారం చేశాడంటే ఊళ్లో రైతులందరినీ కూడదీసి నాయుడి మీదికి ఉసిగొల్పుతాను. తెలిసిందా:" అన్నాడు రామారావు.

రామారావు దరాగా ఊళ్లో తలెత్తుకుని తిరుగుతున్నాడు. ఊళ్లో అందరూ రహస్యంగా రామారావుని మెచ్చుకోవడం మొదలు పెట్టేరు. నాయుడంతటి వాడ్ని ఎదిరించి నిలబడిన వాడు 'వీడ్రా మొగాడంటే' అన్నారు. నాయుడు రామారావుని ఏదో దెబ్బ కొట్టకపోతే అతడి పరువు పోతుంది. రామారావు హీరో అయిపోతున్నాడు.

కాబట్టి నాయుడు జిల్లా పరిషత్తు అధికారుల్ని కలుసుకుని రామారావుకి ట్రాన్స్‌ఫర్ ఆర్డరు వేయించాడు. కాని రామారావు లొంగలేదు. ఒక ఎంపీని పట్టుకుని అతని ద్వారా పై అధికారులకి చెప్పించి ఆ ఆర్డరు కేన్సిలు చేయించాడు.

ఫోన్: 551

డా: పి. కుమారస్వామి దేవర
టావెలర్స్ బంగళారోడ్డు, తెనాలి (ఎ పి.)

దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము

హస్తప్రయోగం, అంగము చిన్నదగుట, సంభోగకాలమందు అకస్మాత్తుగా కృశించుట శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక డోస్‌తో ఎన్నడు కనివిని ఎరుగనంత వీర్యస్తంభనకలిగిపోయినిచ్చును. అసంతృప్తి చెందు స్త్రీ, పురుషులు వాడతగినవి.

(స్వస్థులు) ఉబ్బసము, (దమ్ము) బోదకాళ్ళు, కుష్టు, బొల్లి చర్మవ్యాధులు. కడుపులో నొప్పి, చెవుడు. పోస్టుద్వారా గ్యారంటీ చికిత్స చేయబడును.

నాయుడికి మరీ ఒళ్ళు మండింది. ఈ సమస్య అధికారుల స్థాయిలో పరిష్కారమయేది కాదనీ మంత్రుల స్థాయికి తీసుకెళ్తాననీ చెప్పేడు. అలా అయితే నేను ప్రధాన మంత్రి స్థాయికే వెళ్తానన్నాడు రామారావు. ఇలా యిద్దరి మధ్య విరోధం దిన-దిన ప్రవర్ధమానమవుతుండగా ఒకరోజు ఏం జరిగిందంటే—

నాయుడు కొడుకు ఎనిమిదేళ్ళ వాడు' మరొక యిద్దరు పిల్లవాళ్ళతో కలిసి చెరువొడ్డుకు ఆటకు వెళ్ళేడు. పిల్లవెధవలు చెరువుగట్టు మీద నిల్చుని నీళ్ళలోకి రాళ్లు విసురుతూ ఆడుతున్నారు. చెరువునీటిలో పడిన సాయంత్రపు సూర్య కిరణాలు పిల్లలు విసిరిన రాళ్ళకు చెదిరి కత్తుల్లా మెరుస్తూన్నాయి. రాళ్ళు పడిన చోట ఎన్నో చక్రాలు ఏర్పడి యింటికి వెళుతున్న సూర్యుడి రథచక్రాల్లా కనిపించి పిల్లల ఉత్సాహాన్ని మరింత ఎక్కువ చేశాయి. ఒకటి-రెండు రాళ్ళు తామర పువ్వులకు తగిలి వాటి రెక్కలు విరిగేయి. చింతచెట్టు మీదికి రాళ్ళు విసిరితే చింత కాయలు పడతాయి. కాని రాళ్ళ దెబ్బలకి తామరపువ్వులొచ్చి పడవు. పిల్లలు రాళ్లు విసరడం మాని తామర పువ్వులు తెంపాలని నీటి ఒడ్డు కెళ్ళేరు. నాయుడి కొడుకు కొంచెం సాహసించి నీళ్ళల్లో రెండడుగులు వేసి దగ్గరలో వున్న పువ్వును అందుకోబోయాడు. ఒక్క క్షణంలో కాలు జారి 'అమ్మో' అని కేక వేసి నీళ్ళలో మునిగి పోయాడు. పిల్లలిద్దరు "అమ్మో-అమ్మో" అని కేకలేసి ఏడుస్తుండగా చెరువు గట్టంట వెళుతున్న రామారావు ఆ కేకలు విని గబ-గబా పరుగెత్తుకుని వచ్చి నీళ్ళలోకి దూకి పిల్లవాడ్ని బయటికి లాగేడు. తనకు తెలిసిన ప్రథమ చికిత్స చేసి మొత్తంమీద పిల్లవాడ్ని బ్రతికించాడు. నాయుడింటికి తీసికెళ్ళి వదిలిపెట్టేడు. ఆ సమయంలో నాయుడింటిదగ్గర లేడు ఆయనయింటికొచ్చాక ఆడవాళ్ళు జరిగిన కథంతా చెప్పారు.

నాయుడు తన భార్యమాటలను నమ్మలేకపోయాడు. రామారావు తన పిల్లవాడ్ని బతికించడ మన్నది అసంభవం. నాయుడికి మనుషుల అజ్ఞానంలో నమ్మకముంది కాని. వాళ్ళ మంచితనంలో నమ్మకం లేదు. పెళ్లాం, తల్లి, స్నేహితులు విరోధులు అందరిలోనూ ఎంతో కొంత దుర్మార్గ ముంటుందనీ, అందరూ ఎంతో కొంత అబద్ధమాడతారనీ అతని నమ్మకం పైగా రామారావులో మంచితనముందంటే ఎలానమ్మడం? ఇందులో ఏదోమోసం వుండితీరుతుందనుకున్నాడు. వెంటనే పోలీసులకి రిపోర్టిచ్చాడు. తన మీద విరోధంతో తన కొడుకుని రామారావే నీళ్ళలోకి తోసేడనీ. నలుగురు చేరగానే తన నేరం కప్పిపుచ్చు కోడానికి నీళ్లోకి దూకి పిల్లవాడ్ని బయటికి తీసేడనీ ఫిర్యాదు చేశాడు.



రామారావుని పోలీసులొచ్చి పట్టుకుపోయారు. ఇది హత్యాప్రయత్నం కాబట్టి బెయిలివ్వకూడ దన్నారు. కాని జడ్జిగారు ఆర్గ్యుమెంట్లన్నీ విని బెయి లిచ్చేశారు.

నాయుడుగారు తలచుకుంటే సాక్ష్యాల కేం కొదవలేదు. తన పిల్లవాడికి వాడితో బాటు ఆటకువెళ్ళిన యిద్దరు పిల్లలకీ సాక్ష్యం ఎలా చెప్పాలో అంతా కాగితాల మీద వ్రాసి కంఠోపాఠం పెట్టించాడు. వాళ్ళకి ఫుట్‌బాల్ కొనిస్తానని ఆశ పెట్టేడు. తను చెప్పినట్టు చెప్పకపోతే చితక తంతానని బెదిరించాడు.

కేసు విచారణలో పెద్దలందరూ రామారావు దుర్మార్గాన్నిగూర్చి చక్కగా సాక్ష్యమిచ్చారు. పిల్లలుకూడా కంఠోపాఠం పెట్టినదంతా ఒప్పచెప్పేరు. కాని క్రాసెగ్జామినేషన్‌లో తడబడిపోయారు. పిల్లలు కాబట్టి తడబడ్డారని ప్రాసిక్యూషన్‌వారన్నారు. రామారావుకి సాక్షులు లేరు. అతనికి పిల్లల నిజాయితీమీద నమ్మకముంది. అతను కోర్టువారితో చెప్పిన పాయింటు ఒకటే.

"నేను పదేళ్లగా ఉపాధ్యాయుడుగా వున్నాను. పిల్లల మనస్తత్వం నాకు తెలిసినంతగా యిక్కడున్నవారి కెవరికీ తెలియదు. ఆ విషయం యీ కోర్టులో స్పష్టమైంది. పిల్లలు స్వతహాగా నిజాయితీపరులు. అబద్ధాలాడరు. వారికి తెలిసిన నిజాన్ని జంకు లేకుండా తడబడకుండా చెబుతారు. కాని వాళ్ళకి పెద్దలే అబద్ధాలాడడం, మోసాలు, దగాలు మప్పుతారు. కొత్తగా నేర్చుకునే అబద్ధాలు సరిగ్గా, నిలకడగా చెప్పలేక తడబడతారు. కాబట్టి జడ్జిగారు వాళ్ళని పోలీసులూ

పెద్దల సమక్షంలో కాకుండా వారి ఛేంబర్ లోకి పిలిచి, వారికి పూర్తిగా అభయమిచ్చి, వాళ్ళని నార్మల్ మూడ్‌లో పెట్టి నిజం తెలుసుకోమని కోరుతున్నాను. నేను పేద ఉపాధ్యాయుడ్ని కాబట్టి అబద్ధాలాడవచ్చును. దుర్మార్గుడ్ని కావచ్చును. ధనవంతులందరూ నిజాయితీపరులు కావచ్చును. ఈ సూత్రం మీద నన్ను శిక్షించదలచుకుంటే నేను చేసేదేమీ లేదు. కాని న్యాయం కావాలనుకుంటే నేను చెప్పిన పద్ధతిలో పిల్లల్ని అడిగి నిజం తెలుసుకోండి.'' అన్నాడు రామారావు.

జడ్జీగారికి ఈ సలహా నచ్చింది. కోర్టు ఆ వేళకి ముగిసిందని మాత్రం చెప్పి, పిల్లల్నిమాత్రం తన ఛేంబర్‌లోకి తీసుకు వెళ్ళేరు. మిఠాయిలూ, కూల్ డ్రింకులూ తెప్పించారు. వాళ్ళకి కొన్ని పిట్టకథలు చెప్పి, నవ్వించి మంచి మూడ్‌లో పెట్టి చెరువుదగ్గర జరిగినదంతా చెప్పమన్నారు. ముగ్గురూ నిజం చెప్పేరు. రామారావు మాష్టరుగారు చాలా మంచివారనీ, ఆయనకి ఈత బాగావచ్చుననీ ఆయనక్కడికి రాకపోతే నాయుడుకొడుకు నీట్లోంచి మరి బయటికి రాలేడనీ చెప్పేరు. నాయుడు కొడుకున్నూ నిజం చెప్పేడు. జడ్జిగారితో అతనిలా చెప్పినట్లు తండ్రితో చెప్పొద్దన్నాడు. చెబితే నాయుడు తంతా డన్నాడు.

జడ్జీగారు కేసు కొట్టేశారు. పైగా జడిమెంటులో ప్రాసిక్యూషన్ వారిని చీవాట్లు పెట్టేరు. ఆ చీవాట్లేమిటో మీకు తెలుసు, మరి వేరే చెప్పడమెందుకు?

''నేను నమ్మన్రా. చస్తే నమ్మన్రా. మీరంతా ఉరెట్టుకున్నా నమ్మన్రా. ఆ బడిపంతులు పెద్దమనిషంటే నేను నమ్మను, కోర్టువాళ్ళకేంపోయింది. సాచ్చికాలన్నీ కలగాపులగం చేసి, అన్నంలో రాళ్ళేరినట్టు లా పాయింట్లేరి, కేసంతా అబ్బుంచిటు తిరకాసుసేసి పారేస్తారు. ఒరే ఎంకయ్యా. నే నొదిలిపెట్టన్రా, పగ పట్టేనంటే నాగుపామే. హైకోర్టు కెళ్తాను. ఏటనుకున్నావో ఏటో. ఈ దేశంలో ఎన్నికోర్టు లున్నాయో వాటన్నిటి చుట్టూ తిప్పి మూడు చెరువుల నీళ్లు తాగిస్తాన్రా. ఏటనుకున్నావో ఏటో'' అన్నాడు నాయుడు కోపంతో మండిపడుతూ.

''అది నిజమే కాని....'' అంటూ నీళ్లు నమిలేడు వెంకయ్య.

''కానీ ఏటా నంజికొడకా: ఇంకా సందేహ ముందేటి? నా దగ్గరలాంటి నంగిరి కబుర్లు చెప్పకొరే. నాకోపమొచ్చిందంటే మనిషిని కాను తెలుసా'' అంటూ చిందులు తొక్కేడు నాయుడు. "చెప్పరా నంజికొడకా. నువ్వనేదేటో చెప్పు.''

"రామారావుగా రన్నారూ తమరు అనవసరంగా ఇబ్బంది పెట్టేరట, కాబట్టి పరువునష్టం దావా వేస్తారట.''

ఈ సారి నాయుడికి కోపం రాలేదు. పెంకు లెగిరిపోయేటట్టు గట్టిగా నవ్వేడు. ''బడిపంతులుకి పరువా? అది నష్టపోవడమా?'' అన్నాడు ఒక క్షణం అతికష్టం మీద నవ్వాపుకుని. ♦